ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 02 జూన్ , 2026 | పేజీలు : 07

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమీక్షించారు. పనుల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార పౌర సరఫరాల శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణకు హాజరు కానున్నట్లు తెలిపారు.

# పోలీసుల కృషి అభినందనీయం

### హుజూర్ నగర్ సర్కిల్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు

### విరామం లేకుండా అనుక్షణం పని చేస్తున్నారు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/ హుజూర్ నగర్:** నేరాలను నియంత్రించడంలో అంతర్రాష్ట్ర ముటాలగొట్టు బయట పెట్టడంలో ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర పోలీసుల కృషి ఎంతో అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అభినందించారు. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సర్కిల్ పోలీస్ ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాలను నిరోధించడం లో భాగంగా సర్కిల్ పరిధిలో ఉన్న హుజూర్ నగర్,గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి మండలాల పరిధిలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు రూ.50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన 372 సీసీ కెమెరాల కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాలు హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. కమాండ్,కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశారు. వీటిని ఏర్పాటు చేయడంలో జిల్లా ఎస్పీ నరసింహా ప్రత్యేక పర్యవేక్షణలో హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, ఐదు మండలాల ఎస్ఐలు అనుక్షణం పనిచేసి సీసీ కెమెరాలు ఏర్పాటులో కృషి చేశారన్నారు.

హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు భద్రత కల్పించడం, రక్షణ కల్పించడం లో భాగంగా పోలీస్ శాఖ తీసుకున్న ప్రత్యేక కార్యాచరణను ముందుగా అభినందిస్తున్నానన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన భద్రత రచన కల్పిస్తూ నేరాలు నిరోధించడంలో భాగంగా జిల్లా పోలీస్ చేస్తున్న కృషి అభినందనీయంమని , అలాగే హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోగల ఐదు పోలీస్ స్టేషన్ ల పరిధిలో అత్యాధునికమైన సాంకేతికతతో కూడిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి ప్రారంభానికి నన్ను భాగస్వామ్యం చేయడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో నేరాలు నిరోధించడం లో, తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని అన్నారు. రోజురోజుకు సమాజంలో నమోదైతున్న కేసులు, సమస్యలకు దీటుగా సవాలుగా పోలీసు శాఖలో అనేక మార్పులు వచ్చాయని,సాంకేతికత సద్వినియోగం చేసుకోవడంలో మన పోలీసు ముందున్నారన్నారు. విశ్రాంతి లేకుండా ప్రజల రక్షణలో అనుక్షణం పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. సమాజంలో శాంతిభద్రతలు, ప్రజలకు, ప్రజల ఆస్తులకు పటిష్ట రక్షణ ఉంటుందో ఆ రాష్ట్ర, ఆ దేశం అభివృద్ధి చెందుతుంద న్నారు. పోలీసులను వాడుకుని కొంత మంది రాజకీయనాయకులు ఎదిగారనేది నా రాజకీయ అనుభవంలో గమనించాను అని మంత్రి తెలియజేశారు. హుజూర్ నగర్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి ఎస్పీ ని ఆదేశించారు. ఎస్పీ నరసింహ మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని పారదర్శకమైన సేవలు అందించడం లక్ష్యంగా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హుజూర్ నగర్ , మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు పోలీస్ స్టేషన్ ల పరిధిలో 50 లక్షల వ్యయంతో 372 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని,ఇంటర్నెట్ సాంకేతికత ద్వారా సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ కార్యాలయానికి అనుసంధానం చేసే రాష్ట్ర టెక్నికల్ విభాగాన్ని కూడా అనుసంధానం చేయడం జరిగిందని 24 గంటలు వీటిని పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ , పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, వ్యవసాయ కమిటీ చైర్మన్ రాధా దేష్ ముఖ్, ఆర్డీవో శ్రీనివాస్లు , మంజు నాయక్, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ చరమందరాజు, ఎస్సైలు నరేష్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, సైదిరెడ్డి, కోటేష్, స్థానిక ప్రజాప్రతినిధులు పౌరులు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు

### పోలీస్ గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి శరత్‌చంద్ర పవార్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పోలీస్ గ్రీవెన్స్ డేకి వచ్చే ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు 46 మంది బాధితులు తమ సమస్యలు,భూ వివాదాలు,కుటుంబ కలహాలు, మోసాలు, ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను అందజేశారు. ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన చట్టప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుకు రావాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు.

## రేపు నకిరేకల్‌లో జర్నలిస్టుల మహాసభ

### ముఖ్య అతిథులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి,ప్రభుత్వ విప్ వేముల వీరేశం





**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణ కేంద్రంలోని వినాయక బంకేట్ హాల్‌లో రేపు బుధవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నల్లగొండ జిల్లా జర్నలిస్టుల మహాసభలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈమహాసభలకు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది జర్నలిస్టు ప్రతినిధులు ఈసమావేశంలో పాల్గొననున్నారు.జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు,గృహ నిర్మాణ పథకాలు,హెల్త్ కార్డులు,సంక్షేమ పథకాల అమలు,వృత్తిపరమైన సమస్యలు తదితర అంశాలపై మహాసభలో విస్తృతంగా చర్చించనున్నారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ,భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరుకానున్నారు.మహాసభను విజయవంతం చేసేందుకు ఆహ్వాన సంఘం సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## గంజాయి నిర్మూలన లక్ష్యంగా నార్కోటి డాగ్ రోలెక్స్ తనిఖీలు

**ప్రజాపక్షం/కోదాడ:** జిల్లా ఎస్పి కె.నర్సింహా అదేశాల మేరకు కోదాడ పట్టణంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది సోమవారం తనిఖీలు నిర్వహించినట్లు పట్టణ సిఐ శివ శంకర్ తెలిపారు. పట్టణంలో గాంజాయిలాంటి మాద వద్రవ్యాల నిర్మూలన, గుర్తింపు లక్ష్యంగా నార్కొటిక్ డాగ్, రోలెక్స్‌తో కోదాడ పట్టణంలోని బస్టాండ్, హోటల్స్, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూర గాయల దుకాణాలు, మద్యం దుకాణాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో గంజాయిలాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఈఓల బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** చివ్వెంల మండలం నుండి బదిలీపై వచ్చిన నూతన వ్యవసాయ విస్తరణ అధికారులు సోమవారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ అనిల్ కుమార్ సమక్షంలో విధుల్లో చేరారు. బదిలీపై వచ్చిన వారిలో కల్లెం వెంకటరెడ్డి పెన్‌పహాడ్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు, టి.ప్రియాంక దూపహాడ్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు ఏఈఓలుగా విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ విత్తనాలు, ఎరువులు పంపిణీ సజావుగా సాగేలా చూడాలన్నారు. ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి రైతులకు చేరువ చేస్తూ మండల వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## విశ్రాంత ఉద్యోగులకు జన్మదినోత్సవ సత్కారం

**ప్రజాపక్షం/నడిగూడెం:** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్త చాకిరాల గ్రామానికి చెందిన రిటైర్డ్ సీనియర్ స్కూల్ అసిస్టెంట్ గరిడేపల్లి వీరస్వామి, మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగురాలు గంటెపంగు సర్వమ్మ వారి ఇరువురికి జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలతో సత్కరించి, స్వీట్లు పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ తెలిపారు. మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గుండు అనంతరాములు, ఎల్. బాలాజీనాయక్, ఎండి ఇబ్రహీం, రాంపల్లి వెంకటేశ్వర్లు, దున్న అంజయ్య, వేపూరి రాములు, పందిటి విజయమ్మ, మొలుగూరి వీరయ్య పాల్గొన్నారు.



## మిర్యాలగూడ డివిజన్‌లో పలువురు అధికారులు బదిలీలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్‌లో పలువురు అధికారులు బదిలీ అయ్యారు. మిర్యాలగూడ సీడీపీవో రేఖల మమత కొండమల్లేపల్లికి బదిలీ కాగా ఆమె స్థానంలో నల్లగొండ డీడబ్లుఓలో సూపరింటెండెంట్ వేణు సీడీపీవోగా వచ్చారు. దామరచర్ల సీడీపీవో ఎన్.చంద్రకళ నల్లగొండకు బదిలీ కాగా ఆమె స్థానంలో నల్లగొండ సీడీపీవో శాంతి వచ్చారు. వ్యవసాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ జగదీశ్వర్‌రెడ్డి హాలియా నుంచి బదిలీ అయి ఇన్‌చార్జి ఏడీఏ ఎం.రుషేంద్రమణి నుంచి బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ సైబరాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో గ్రూప్1లో ఎంపికైన ఎన్.శ్రీజారెడ్డి కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.







## పంటలకు మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో స్తానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ స్వామినాదన్ కమీషన్ సిఫారసుల ప్రకారం ప్రభుత్వమే నేరుగా పంటలను కొనుగోలు చేసేలా హామి ఇస్తూ పండ్లు, కూరగాయలతోసహా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, దాచికి చట్టబద్ధమైన హోదా కల్పించాలన్నారు. కనీస మద్దతు ధరకే కొనుగోలు జరిపితే దాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించేలా చట్టం తేవాలన్నారు. వ్యవసాయ ఖర్చులు, ధరల కమీషన్‌ను చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థగా మార్చాలన్నారు. కార్మికులకు, రైతులకు 60 ఏండ్లు నిండిన తరువాత నెలకు రూ.20వేల చొప్పున సామాజిక భద్రత పెన్షన్ కల్పించాలని, రైతులు, వ్యవసాయ కార్మికుల మొత్తం రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలని అన్నారు. ఇప్పటికైనా అన్నదాతల డిమాండ్లపై సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, సైదులు, శేఖర్, వెంకటయ్య, భరత్, కిరణ్, ఆశీర్వాదం, పుల్లయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## అవయవాలు కోల్పోయిన ఉద్యమకారుడికి దక్కని న్యాయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ కోసం సర్వస్వం త్యాగం చేసి రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయిన మలిదశ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజు కుటుంబం నేడు దీన స్థితిలో కొట్టుమిట్టాడుతుందని, ప్రస్తుత ప్రభుత్వం వారిని తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు, విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో నాగరాజు కుటుంబాన్ని ఆదివారం ఆయన పరామర్శించి శాలువా కప్పి, జ్ఞాపికతో సత్కరించిన అనంతరం మారం సుభాషిని శ్రీనివాస్ ఆ కుటుంబానికి తక్షణ సాయంగా ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మారం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నది ఇలాంటి ఉద్యమకారుల త్యాగాల వల్లనేనని గుర్తు చేశారు. ఒకవైపు నాగరాజు మూడు అవయవాలు కోల్పోయి వీల్ చైర్‌కే పరిమితం కాగా మరోవైపు ఆయన తండ్రి ధర్మయ్య పక్షవాతంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు కూడా లేని దుస్థితిలో ఉన్నారని కన్నీటి పర్యంతమయ్యారు. గత ప్రభుత్వం కొంత సాయం చేసినప్పటికీ శాశ్వత జీవనోపాధి లేక కుటుంబం గడవడం కష్టంగా మారిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని నాగరాజుకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. చేగొండి మురళీయాదవ్ పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బాధితులకు న్యాయం జరిగేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి కె. నరసింహ హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా బాధితుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను విని వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా చూడాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని గుర్తించాలన్నారు. భూతగాదాలు, కక్షలకు పోయి దాడులు, దౌర్జన్యాలు చేస్తే ఎంతటి వారైనా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## పేదల సొంతింటి కల సాకారం

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసిందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా కోదాడ నియోజక వర్గంలోని గుడిబండ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సోమవారం సర్పంచ్ మందుల నాగయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపసర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, సిఎం శ్రీను, మాదాసి నాగరాజు, నర్సిరెడ్డి, వంశీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారీ విధానం పతనం తప్పదు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** దేశ భవిష్యత్ కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్రజెండా పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో సిపిఐ గ్రామశాఖ సభ్యులు తిరగమల్ల కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారి విధానం పతనం కాక తప్పదని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజేపి, పెట్టుబడిదారులకు, అధికారంలో ఉన్న పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ, పేదలను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజేపి దానిఅనుబంధం సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీల మతాలపై రోజు రోజుకు దాడులు పెరుగుపోతున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలపై వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు ఇస్తామని, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా నేటికి అమలు చేయలేదని ఆయన్న అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సర్పంచ్ కట్టా కళ్యాణ్; పోటు కృష్ణబాబ, పోటు కృష్ణబాబు, రాజా సాత్విక్, కట్టా అశోక్, పగడాల శ్రీను, శౌరి పాల్గొన్నారు.

## విలీన ప్రక్రియ ప్రారంభించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్, టిఎంయు(ఎ) రాష్ట్ర కమిటిల డిమాండ్స్ డేలో భాగంగా సోమవారం సూర్యాపేట డిపో వద్ద డిమాండ్ బ్యాడ్జీలు, ఎర్ర బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికులు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న ఈ కార్మికుల విలీన ప్రక్రియ ప్రకటనపై ప్రభుత్వం తాత్సారం చేస్తుందని వెంటనే ప్రక్రియను ప్రారంభించేలా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విలీన కమిటి వేసి కమిటిలో అన్ని రిజిస్టర్ కార్మిక సంఘాలను భాగస్వామి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు భానునాయక్, రవి, శ్రీనివాస్ రెడ్డి, విప్లవ రెడ్డి, యాకమ్మ, శ్రీధర్, రాజయ్య, సావిత్రి, మాధవి, డియం నాయక్, నర్సయ్య పాల్గొన్నారు.






## మున్సిపల్ కమిషనర్‌గా శ్రీజరెడ్డి బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్‌గా న్రర శ్రీజరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమీషనర్‌గా ఉన్న శ్రీనివాస్ సైబరాబాద్ కమీషనరేట్‌కు బదిలీ కాగా గ్రూప్ 1లో ఎంపికైన శ్రీజరెడ్డి మొదటిసారి మిర్యాలగూడ మున్సిపాలిటీకి కమీషనర్‌గా నియామకమయ్యారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలానికి చెందిన ఆమె బాధ్యతలు చేపట్టడం విశేషం. బాధ్యతలు చేపట్టిన ఆమెకు జి.శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందచేసి చార్జ్ అప్పగించారు. ఆమెను మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, డీఈఈ వెంకన్న, టీపీఎస్ అంజయ్యలు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతానన్నారు.

## అదుపు తప్పి కారు ఫల్టీ



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** అదుపు తప్పి కారు ఫల్టీ కొట్టిన సంఘటన మండలంలోని అప్పన్నపేట గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కేసరి నాగేశ్వరరావు అనే వ్యక్తి హుజూర్‌నగర్ నుంచి గరిడేపల్లి వైపు తన సొంత కారులో వస్తుండగా అప్పన్నపేట సమీపంలోకి రాగానే అదుపు తప్పి కల్వర్టును ఢీకొని చిన్న కాలువలోకి ఫల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం తప్పింది. డ్రైవింగ్ చేస్తున్న నాగేశ్వరరావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయాల పాలైన ఆయనను 108 వాహనంలో హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా 108 అంబులెన్స్ డ్రైవర్ ఉద్యోగ విరమణ దినోత్సవం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల్లో సుదీర్ఘకాలం పైలట్‌గా సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న కోట యాదగిరి వీడ్కోలు కార్యక్రమాన్ని నల్లగొండ108 జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ సలీం మాట్లాడుతూ యాదగిరి సేవలను కొనియాడారు.అత్యవసర సేవల్లో అంకితభావంతో పని చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడారని ప్రశంసించారు.ఈ సందర్భంగా యాదగిరిని పూలమాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా 108 అధికారులు,108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి




**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారుల ఇళ్లను నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.గురువారం మండలంలోని గరకనేటి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాలను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజల సొంతింటి కల నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి లింగారెడ్డి,గడ్డం సాగర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల అధ్యక్షుడు కృష్ణా నాయక్, సర్పంచ్‌లు గోపాల్ నాయక్, జంగాల సాలమ్మ,రవీందర్,లాలూ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పేరిణి శత నృత్య వైభవం కార్యక్రమం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేరిణి శత నృత్య వైభవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పట్టనంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం హౌజింగ్‌బోర్డులో ఆదివారం రాత్రి సిరిమువ్వ నాట్యాలయ పదవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తడకమళ్ల రామచంద్రరావు, పుల్లాభట్ల లక్ష్మి నారాయణశర్మ, సూదిని వెంకట్‌రెడ్డిలు హాజరు కాగా సిరిమువ్వ నాట్యాలయ వ్యవస్థాపకులు కలకొండ రాము మాట్లాడుతూ ఒకే వేదికపై వందమంది చిన్నాలచే అష్టదిగ్బాలకులను సాంప్రదాయంపై 40 నిమిషాల నృత్య ప్రదర్శనను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు కోసం చిన్నారులచే కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నృత్య ప్రదర్శనను నిర్వహించారు. తెలంగాణ శాస్త్రీయ నృత్యమైన పేరిణి నాట్యాన్ని అష్టదిక్పాలకులుగా ప్రదర్శించడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. చిన్నారుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గత మూడు నెలలుగా సాధన చేస్తూ ఈ నృత్యంపై మెళకువలు నేర్చుకోని ప్రదర్శించడంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందపడ్డారన్నారు. కార్యక్రమంలో మారెళ్ల వేణుగోపాల్‌శర్మ, రామవతారం, ఉప్పల శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, పులి కృష్ణమూర్తి, శ్రీనివాస్‌శర్మ, వేణుగోపాల్‌రావు, సాయిలు, శ్రీనివాస్ గుప్తా, రాయపూడి భవాని, సంతోష్, రవితేజ, వరప్రసాద్, వెంకన్న, అలుగుబెల్లి వెంకట్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మేమెంతో మాకంతా వాటా దక్కాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో జనాభాపరంగా 25శాతం ఉన్న మున్నూరు కాపులను ఇటీవల ప్రభుత్వం కులాలవారీగా చేపట్టిన సర్వేలో 13శాతంగా ఉన్నట్లుగా ప్రకటించడం సమంజసం కాదని మున్నూరుకాపు సంఘం భవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి కంచి సత్యనారాయణ అన్నారు. సోమవారం పట్టనంఓలని మున్నూరుకాపు సంఘం బవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి నేతి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందిరి వేణులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో జనాభా పరంగా సుమారు 25శాతం ఉండగా ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన కులాల వారి సంఖ్యలో 13శాతం ఉన్నట్లుగా తేల్చారని అన్నారు. ఈ విషయమై అన్ని జిల్లా కమిటీలతో చర్చించగా మున్నూరు కాపులు తమ కులాన్ని నమోదు చేయించుకోవడం లేదని రాష్ట్ర కమిటీ నిర్ధారించిందని అన్నారు. మున్నూరుకాపులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెడ్డి, కరీంనగర్ జిల్లాలో రెడ్డి, రావులుగా పిలువబడుతుందని దీని వల్ల వారిని ఇతర కులాల్లో లెక్కించడంతో కులగణనలో మున్నూరుకాపుల సంఖ్య భారీగా తగ్గిందని చెప్పారు. ప్రస్తుతం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ సర్వే జరుగుతున్నందున మున్నూరు కాపులందరు విధిగా తమ కులాన్ని నమోదు చేయించుకోవాలని తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సర్ ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు 35 ప్రశ్నలతో రూపొందించిన పత్రంలో తప్పనిసరిగా కుల నమోదు చేయించాలని అన్నారు. రెడ్డి, రావులుగా పిలుచుకనే మున్నూరుకాపులెవరైనా ఉంటే వారిపేరు పక్కన మున్నూరుకాపుగా రాయించాలని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో కుల బంధువులందరు తమ బంధువులకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. జనాభాలో మన వాస్తవ సంఖ్య తేలితేనే మనకు దక్కాల్సి వాటాపై మనం ప్రభుత్వాలను నిలదీయవచ్చన్నారు. ఇందుకు మున్నూరుకాపు ప్రజాప్రతినిధులు, కులసంఘాల నాయకులు పూనుకోని కుల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

## 15వ రోజుకు విఓఎల సమ్మె



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఓ లు చేపట్టిన సమ్మె సోమవారానికి 15వ రోజుకు చేరినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వము వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏలు శ్యామల, నిర్మల, స్వప్న, సుచరిత, మౌనిక, ఉపేంద్ర, మహేశ్వరి, లావణ్య, రామ్ లక్ష్మణ్, శ్రీను, రాజు, సుధాకర్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో గిరిజన విద్యార్థికి ఆల్ ఇండియా 32వ ర్యాంక్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షా ఫలితాల్లో అడవిదేవులపల్లి మండలం బంగారికుంటతండాకు చెందిన గిరిజన విద్యార్థి కుర్ర కృష్ణప్రసాద్ జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఎస్టీ కేటగిరిలో ఆల్ ఇండియా 32వ ర్యాంక్ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. కుర్ర నాగ జ్యోతి దంపతుల కుమారుడైన కృష్ణప్రసాద్ చిన్ననాటి నుంచి చదువుపై ఉన్న మక్కువతో పట్టుదలతో శ్రమించి ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తన బాబాయి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు కుర్ర కృష్ణకాంత్‌నాయక్, పిన్ని కుర్ర కాంతిల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఈ ర్యాంకు సాధించాగలిగానని అన్నారు. భవిష్యత్తులో ఐఐటీ ముంబై లేదా ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి దేశ సేవ చేయడమే తన లక్ష్యమన్నారు.

## పేదలను ఆదుకోవడమే లక్ష్యం



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ పనిచేస్తుందని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి, పొనుగోడు గ్రామ సర్పంచ్ జోగు అరవింద్ రెడ్డి తెలిపారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో కోల రాములుకు చెందిన ఇంటి పైకప్పు పూర్తిగా దెబ్బతిని కూలిపోయే దశకు చేరిందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన రాములు కుటుంబం ఇంటి పైకప్పు ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉండడం, పైకప్పును బాగు చేసుకునే పరిస్థితి ఆర్థికంగా లేకపోవడం గమనించి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.15వేలతో ఇంటి పైకప్పును పునర్నిర్మాణం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచినట్లు చెప్పారు. గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తూ గ్రామంలో, మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఫౌండేషన్ అందిస్తున్న సేవలను గుర్తించి పలువురు తమ ప్రోత్సాహాన్ని అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి నేమానంది వసంత అశోక్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందించే విధంగా పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరునిగా ప్రారంభించడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు. నేమనంది వసంత అశోక్ దంపతులను గ్రామం తరపున సన్మానిస్తూ వారికి నూతన పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శోభనాద్రిపురం గ్రామ సర్పంచ్ కంచి మధుసూదన్, నీర్నంల గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, వార్డు పంచాయతీ సెక్రెటరీ మిరియాల లక్ష్మి, మెంబర్లు కట్ట స్వాతిక కుమార్, నోముల ఉమారాణి నరసింహ, చిన్నపాక రమేష్, ముత్యాల కిషన్, పెరమండ్ల నవీన్, గ్రామ పెద్దలు ఆవుల నరసింహ రామ్ శివకుమార్ పాల్గొన్నారు.



## వడదెబ్బకు యువకుడు మృతి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పోచంపల్లి మండలం ముక్తాపూర్ గ్రామంలో బంధువులు మరణించిన సంఘటన తెలుసుకొని ఉదయం 11 గంటలకు బీబీనగర్ నుండి బయలుదేరి దహన సంస్కరణ పూర్తయిన వెంటనే బీబీనగర్‌కు బయలుదేరిన బొల్లారం శంకర్ సాయంత్రం 6 గంటలకు వడదెబ్బకు గురై స్పృహ కోల్పోయిన వెంటనే బంధువులు పట్టణంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా అందులో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఉప్పల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించినట్లు అతని కుటుంబ సభ్యులు తెలిపారు. మరణించిన శంకర్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన పల్లెర్ల ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మబ్బు మహేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ. 5016లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి, పరశురాములు, మదన్‌మోహన్, రాములు, ఉపేందర్, శ్రీను, ప్రవీణ్, యాదగిరి, మహేష్, సురేష్, విష్ణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన మీరల ఐలయ్య కుమారుడు భువనగిరి ఎస్ఐ అనిల్‌కుమార్ కుమార్తె, కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ వేడుక సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ పాండరి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, మాజీ ఎంపిటిసి మల్లయ్య, మొగులాల్, బాల్‌రెడ్డి, సర్పంచ్, ఉప సర్పంచ్ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగా రోడ్డుపై నుండి వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో కింద పడి గాయాలపాలైన క్షతగాత్రులను స్వయంగా ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.



# వేముల వీరేశంకు సీఎం, మంత్రుల ఆశీస్సులు





**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా సీఎం,మంత్రులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నరసింహా రెడ్డి,చామల శ్రీనివాస్,బోళ్ల వెంకట్ రెడ్డి,కోట మల్లికార్జున్,అలుగుబెల్లి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

**రక్తదాన శిబిరంతో ఘనంగా బర్త్‌డే వేడుకలు**

నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అదేవిధంగా వేముల వీరేశం జన్మదినాన్ని పురస్కరించుకుని గాయని శ్రీజ పాడిన ప్రత్యేక గీతం సీడీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు,అభిమానులు పాటను అభినందిస్తూ వీరేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత,నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు,బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్,నాయకులు వంటెపాక ఏసుపాదం,పన్నాల రాఘవరెడ్డి,లింగాల వెంకన్న,గాదగోని కొండయ్య,ఘర్షకోటి సైదులు,బిక్షంరెడ్డి,రమేష్, శ్యామ్ పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 518 నిషిద్ధ జాబితా (22-ఎ) నుండి తొలగించాలి



**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, వడాయిగూడెం (రాయగిరి) గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 518 లో దశాబ్దాలుగా నివాసముంటున్న పేద ప్రజల గృహాలను, ప్రజా అవసరాల కోసం నిర్మించిన భవనాలను నిషిద్ధ జాబితా (22 A) నుండి వెంటనే తొలగించాలని గ్రామ సర్పంచ్ నీల శిరీష డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కి గ్రామ పంచాయతీ తరపున ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీల శిరీష మాట్లాడుతూ వడాయిగూడెం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 518 లో సుమారు 467 ఎకరాల విస్తీర్ణం కలదని, ఇందులో గత 7080 సంవత్సరాలుగా వందలాది మంది పేద కుటుంబాలు ఇండ్లు నిర్మించుకుని జీవిస్తున్నారని తెలిపారు. వీరందరికీ గ్రామపంచాయతీ ద్వారా ఇంటి నెంబర్లు, విద్యుత్ కనెక్షన్లు, నల్లా కనెక్షన్లు ఉన్నాయని, ప్రతి ఏటా వీరు క్రమంతప్పకుండా ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారని వివరించారు. రెవెన్యూ రికార్డులలో ఈ సర్వే నెంబర్ మొత్తం పొరపాటున 'భూదాన్ భూమి'గా తప్పుగా నమోదు కావడం వల్ల, ప్రస్తుతం ఇక్కడ ఉన్న నివాస గృహాలతో పాటు గ్రామానికి చెందిన దేవాలయాలు, పాఠశాలలు, మహిళా సంఘ భవనాలు, గ్రామ పంచాయతీ ప్రభుత్వ భవనాలు కూడా నిషిద్ధ జాబితా (22A) లోకి వెళ్లాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుక్కల శంకర్ యాదవ్ వార్డు సభ్యులు బబ్బూరి సభిత శంకర్ గౌడ్, పబ్బాల ఉమా రమేష్, చుక్కల దుర్గయ్య యాదవ్, కోట సుధాకర్, కోట సుధావాణి, బబ్బూరి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అమరుల త్యాగాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని,వారి త్యాగాలను నిరంతరం కొనియాడాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉందని తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పుష్కరకాలం పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు,తెలంగాణ పౌర సమాజ సంస్థలు,ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేసి అమరుల స్మృతి దీపం పేరిట అమరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం వివిధ దశల్లో పనిచేసిన ఉద్యమ శక్తులు సంయుక్తంగా అమరుల స్మృతి దీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బోనగిరి దేవేందర్,చీర పంకజ్ యాదవ్,దూసరి కిరణ్ కుమార్,చింతమల్ల గురువయ్య,కే.పర్వతాలు,ఇందూరి సాగర్,ఆర్.విజయ్ కుమార్, పి. ఏడుకొండలు, మల్లేశం,ఆర్. లక్ష్మయ్య, పెండెం ధనుంజయ నేత, వెంకటేశ్వర్లు, బీవీ చారి,గద్దపాటి సురేందర్,కే. రత్నయ్య,సునీత,గూడూరి జానకిరామ్ రెడ్డి,అయితగోని జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు చేసిన అంశాన్ని ఎంహెచ్‌డి నల్గొండ జిల్లా ఇంచార్జీ ముదిగొండ ఎల్లేష్ మాదిగ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను రద్దు చేస్తే ఈ దేశ పౌరసత్వం రద్దు చేసినట్లే అని అన్నారు. మతం మారి తన సర్టిఫికేట్స్ మార్చుకున్న తళిత క్రైస్తవుల ఎస్సీ హోదాను రద్దు చేయాలని అన్నారు. మతాన్ని ఆదరించే దళితుల ఎస్సీ హోదాను రద్దు చేస్తే దేశంలో ఉన్న నిరుపేద దళితులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పుడిప్పుడే ఉన్నత చదువులు చదువుతున్న దళిత బిడ్డలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.





## జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో ఫలితాల్లో రేస్ విజయభేరి

**ప్రజాపక్షం/కోదాడ :** దేశవ్యాప్తంగా ఐఐటిల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జెఈఈ అడ్వాన్స్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో రేస్ ఐఐటి అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. కళాశాల విద్యార్థులు ఎల్. శశిరేఖ 1196, కర్ణ కార్తికేయ రాజ్ 1539, ఎం. చరణ్‌సాయి గౌడ్ 3581, పి. చాముండేశ్వరి 3809, సిహెచ్ భానుశంకర్ 4539, ఐ. కృష్ణచరణ్ 5961, ఎం. సంజయ్ సిద్ధార్థ 7224, డి. విజయ్ చరణ్ 11107 ఆలిండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. అధ్యాపకుల అత్యుత్తమ శిక్షణ, నిరంతర మాక్ టెస్టులు, విద్యార్థుల కృషి ఫలితంగా ఈ విజయం సాధ్యమైందన్నారు. జెఈఈ మెయిన్స్ తరహాలోనే అడ్వాన్స్‌లోనూ తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం గర్వకారణమన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సంస్థ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే వీరేశం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్ మాట్లాడుతూ పేద,బలహీన వర్గాల సంక్షేమం కోసం చట్టసభల్లో వీరేశం తన గళాన్ని బలంగా వినిపిస్తున్నారని కొనియాడారు.నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాశం శ్రీనివాసరెడ్డి, సాటు సత్తయ్య,అయితరాజు యాదయ్య,ఎంపీటీసీ పుల్లెంల అచ్చాలు గౌడ్,జెరిపోతుల భరత్ గౌడ్,మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇడుకుళ్ల సంపత్,చెరువుగట్టు దేవస్థానం ధర్మకర్త సిద్ధగోని స్వామి గౌడ్,మట్టపల్లి నాగరాజు,మాదాసు నరసింహ,జిల్లా మహేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 30వేల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/దేవరకొండ;** మండల పరిధిలోని కర్నాటిపల్లి గ్రామ పంచాయతీ ఆంగోత్ సీత్య తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యురాలు ఆంగోత్ చిట్టి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కిషన్‌నాయక్ మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం సోమవారం రూ. 30వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సంతోష్, మునేందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## బిసి సబ్ ప్లాన్‌కు ప్రభుత్వం కృషి చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ మెజారిటీగా ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ సోమవారం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగుల, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని అనుకుంటే కేవలం రెండు మూడు కులాల వారికే న్యాయం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంపదనంతా వారే దోచుకున్నారని అన్నారు. రాజకీయంగా ఇంకా బీసీలు వెనుకకు నెట్టివేయబడ్డారని అన్నారు. 50శాతంకు పైగా ఉన్న బీసీలకు ఒరిగిందేమి లేదన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ సబ్ ప్లాన్ హామీని అమలు చేయాలని అన్నారు.



## పటేల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి సోమవారం ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్‌లు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్ళి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు బొకెను అందజేసి శాలువాలతో సత్కరించారు.

## జెఇఇ ఫలితాల్లో ర్యాంకు సాధించిన కెఎల్ఎన్ విద్యార్థిని



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థిని ఉబ్బపల్లి శివాని 4426 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బికుమళ్ల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలలో అభ్యసించిన విద్యార్థుల్లో నలుగురు 10వేల లోపు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి మేటి ఐఐటీల్లో ప్రవేశం పొందనుండటం ఆదర్శనీయమన్నారు. జూనియర్, సీనియర్ ఇంటర్, ఎప్‌సెట్, నీట్, జేఈఈ ఫలితాల్లో తమ విద్యార్థులు ఏటేటా ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ పట్టణానికి గుర్తింపు తెస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పీఎల్ఎన్.రెడ్డి, హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పటేల్ రమేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, నాయకులు జ్యోతికరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, ఫారూక్, నేరెళ్ల మధుగౌడ్ ఆధ్వర్యంలో పలు కూడళ్లలో అల్పాహారం, అన్నదాన కార్యక్రమాలు, రోగులకు పండ్ల పంపిణీ చేశారు. నియోజక వర్గంలోని ఆయా గ్రామాల్లో కూడా ఆయన అభిమానులు కేక్‌లను కట్‌చేసి, మిఠాయిలను పంపిణీ చేశారు. తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేసి ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ఆయన నివాసానికి వెళ్ళి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా ఆయన మరింతగా రాణించి ఉన్నత పదువుల్లో ఉండాలని ఆకాంక్షించారు.



# ఘనంగా రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మునుగోడు:** నియోజకవర్గ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల మధ్యన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో తన సతీమణి లక్ష్మితో కలిసి మొక్కలు నాటారు.59 సంవత్సరాలను పురస్కరించుకొని 59 మొక్కలను ప్రజలతో కలిసి నాటారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేస్తున్న యువకులను ప్రోత్సహించారు.ఆతర్వాత రాజగోపాల్ రెడ్డి తన సతీమణి లక్ష్మి,కుమారుడు సంకీర్త్ రెడ్డి,కోడలు తరుణ్య,మనమరాలు వాన్యతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఆలేరు శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.బొకేలు,శాలువాలు తీసుకురావద్దు,వీలైతే పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్‌బుక్స్,పెన్నులు తీసుకురావాలని ఇచ్చిన పిలుపునందుకుని చాలా మంది పెన్నులు, నోట్‌బుక్స్ బహూకరించారు.తన 59వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ప్రజల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు.

# ఉచితపాఠ్య పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు కృషి చేయాలని ఎంపీడీవో కె విజయ కుమారి అన్నారు. సోమవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు ఉచితపాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.పాఠ్య పుస్తకాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి నిరుపేద విద్యార్థులకు చేరే విధంగా చూడాలన్నారు.గుణాత్మక విద్యకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతం కనబరిచినందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినందించారు.ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరే విధంగా బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామావత్ రవి,రాజేంద్రనగర్ సర్పంచ్ రమేష్, సతీష్,ప్రధానోపాధ్యాయులు కిన్నెర బాబు,ఉపాధ్యాయులు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పాఠశాలల మౌలిక సదుపాయాలు, కనీస వసతులపై సమీక్ష నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ హెచ్‌ఆర్‌ఎఫ్ డిమాండ్ చేసింది.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు హెచ్‌ఆర్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరస్వామి తెలిపారు.పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని,రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం విద్యనభ్యసించే ప్రాథమిక హక్కులోను, గౌరవప్రదమైన జీవన హక్కులోను ఇది ముఖ్యమైన భాగమని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అసురక్షితమైన పరిస్థితుల్లో చదువుకోవాల్సిన దుస్థితి రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.దీనితో పాటు జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను నియంత్రించాలని,పారదర్శకత,మౌలిక సదుపాయాల నిబంధనల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అన్ని ప్రైవేటు చట్టం ప్రకారం 25 మంది పిల్లలకు ఉచితంగా విద్యను అందించే విధంగా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతమల్ల గురువయ్య,సహాయ కార్యదర్శి లక్ష్మల్ల మధు,ప్రజా సంఘాల నాయకులు గద్దపాటి సురేందర్,మోత్కూరు శ్రీనివాస్,సత్యరాజ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి



**ప్రజాపక్షం/త్రిపురారం:** వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్యఅన్నారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల 6వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,ఉపాధి అవకాశాలు,కనీస వేతనాల అమలు,భూమిలేని పేదల హక్కులు, ఉపాధి హామీ పనుల విస్తరణ వంటి అంశాలపై చర్చ చేయాలని అప్పటికే కార్మికులు చైతన్యం పెరుగుతుందనిఆయన తెలిపారు. మహాసభ అనంతరం 17 మందితో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సోమమ్మ,ఉపాధ్యక్షులుగా వీరబోయిన రామచంద్రయ్య,రేమడాల రాములు, ప్రధానకార్యదర్శిగా వల్లపు వెంకన్న,సహాయ కార్యదర్శిగా పందిరి పుల్లయ్య, విజయలక్ష్మి ఎన్నికయ్యారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డి రవి నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దైద శ్రీనివాస్,రాములు,చంద్రయ్య పాల్గొన్నారు.



## ఉద్యమకారుల సన్మాన సభను విజయంతం చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తొలి, మలిదశ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం సందర్భంగా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజకీయ జేఏసీ చైర్మన్ మాలి ధర్మపాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్తానిక అమరవీరుల స్తూపం వద్ద కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం సందర్భంగా ఉద్యమించిన ఉద్యమకారులను సన్మానించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, సభ్యులు మోతే శోభన్‌రెడ్డిలు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో జాడి రాజు, తాళ్లపల్లి రవి, మాలోతు దశరథనాయక్, మాడుగుల శ్రీనివాస్, బొప్పని నాగేష్, బెజ్జం సాయి, క్రాంతికుమార్, బంటు వెంకటేశ్వర్లు, దాసరాజు జయరాజు, కొండారపు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, రాజ్‌కుమార్, నీలకంఠం నాయక్, లింగానాయక్, పరంగి రాము, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని పోలీసు స్టేషన్ పరిధిలోని దురాజుపల్లి సమీపంలో ఉన్న 65వ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కాచవారిగూడెం గ్రామానికి చెందిన మల్లెబోయిన పెద్ద సైదులు (60) శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం దగ్గర పండుగ ఉండగా ఏపి 24బి 9213 మోటర్ సైకిల్‌పై తన మనమడు తేజతో కలిసి వస్తుండగా దురాజుపల్లి వద్ద సూర్యాపేట నుండి విజయవాడకు వెళ్తున్న ఏపి 39 కెఎన్ 1144 నంబర్ గల కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో అతి వేగంగా, అజాగ్రత్తగా వెనుక నుండి ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, తేజ తలకు బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య మల్లెబోయిన మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

## లింకు రోడ్డును పూర్తి చేయాలని వినతి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని కొత్తగూడెం, అర్వపల్లి, రామన్నగూడెం, సాకలగూడెం లింకు రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్, ఎంపిడిఓలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జూన్ 20లోపు పనులు ప్రారంభించకపోతే సూర్యాపేట జనగాం రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. గత 7, 8 సంవత్సరాలుగా గుంతలు ఏర్పడి గత ప్రభుత్వము కానీ ఈ ప్రభుత్వము కానీ గంటెడు మట్టి పోసిన పాపాన పోలేదన్నారు. బంగారు తెలంగాణగా చెప్పుకునే తెలంగాణ రాష్ట్రంలో కనీసం 108 వాహనం పోవడానికి కూడా లేనటువంటి దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల కమిటి సభ్యులు సంపత్ వెంకన్న, సిగ వెంకన్న, నిమ్మనగోటి అబ్బులు, వజ్జె సైదయ్య, కొమ్ము విజయ్ కుమార్, సిగ శ్రీనివాస్, ఎల్లంల అవిలయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజలు తమ సమస్యలను ప్రజావాణిలో పరిష్కరించుకోవాలని ఆర్డీవో రమణారెడ్డి కోరారు. సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి నిర్వహించగా డివిజన్‌లోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు ఆరుగురు వివిధ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పరిష్కరించేందుకు అందచేశారు. కార్యక్రమంలో డీఏవో డి.శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ శ్రీనివాస్, డీటీ ప్రవీణ్‌కుమార్, ఏవో రుషేంద్రమణి, ఇతర శాఖల అఇకారులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలని సోమవారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలు అందిస్తున్నారని కాలంలో జీతాలు అందిస్తే నిత్యవసరాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కలకొండ బాబు కార్యదర్శి ఉపేందర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సభ్యులు స్వామి, సలీం, శారద, హంసమ్మ పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/హాలియా:** వేసవి ఎండలు దానెత్తిస్తుండటంతో నిత్యం పనులకు పోయే కూలీలు హడలెత్తి పోతున్నారు.ముఖ్యంగా ఉపాధి పనులకు పోయే కూలీలు మరింత ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.కూలీల బాధలు గుర్తించిన కొత్తపల్లి గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మారెడ్డి సోమవారం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి చల్లటి మజ్జిగ ప్యాకెట్లు,చల్లని మంచినీరు స్వయంగా పంపిణీ చేసి తన పెద్ద మనసును చాటుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు దానికి అనుగుణంగా పనులు చేసుకుని ఎండ తీవ్రత నుంచి కాపాడుకోవాలని సూచించారు.

## చిరుమర్తి పూజలు



**ప్రజాపక్షం/నకిరేకల్** : మండలంలోని గొల్లగూడెం గ్రామంలో మల్లికార్జున స్వామి మేడలమ్మ కేతమ్మ కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు,కడపర్తి సర్పంచ్ గొర్ల వీరయ్య,నాయకులు సందినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రథమ సంవత్సర ప్రవేశాలు ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్** : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయా సంస్థలో చేరగోరే విద్యార్థులు ఈనెల ఏడవ తేదీలోగా కళాశాలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో గురుకుల బాలికల పాఠశాల, కళాశాల వలిగొండ, బీబీనగర్ ప్రిన్సిపల్ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లకు సంబంధించిన సమాచారం అందుకున్న విద్యార్థులు నిర్ణీత గడువులోగా మా కళాశాలలో చేరి తమ ప్రవేశాన్ని నిర్ధారించుకోవాలని ఆమె సూచించారు. గడువు తేదీ అనంతరం ప్రవేశాలకు సమస్త నిబంధనలను అమల్లో ఉంటాయని తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ లీక్...తప్పిన పెను ప్రమాదం



**ప్రజాపక్షం/హాలియా** : పట్టణంలో సోమవారం పెను ప్రమాదం తప్పింది.సముద్రాల భాస్కర్ అనే వ్యక్తి ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీక్ అయి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఇల్లంతా దట్టమైన పొగ కమ్ముకుంది.సోమవారం ఉదయం భాస్కర్ ఇంట్లో వంట చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయింది.వెంటనే మంటలు చెలరేగి పొగ ఇంట్లో అలుముకుంది.ఇంట్లో వారు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు.స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న హాలియా సిఐ సతీష్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రశాంత్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.సిబ్బందితో కలిసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.అదే సమయంలో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు కూడా వెంటనే అక్కడికి చేరుకున్నారు.పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.గ్యాస్ లీకేజీని నిలిపివేసి మరింత పెద్ద ప్రమాదం జరగకుండా చూశారు. సమయానికి స్పందించడంతో ప్రాణ నష్టం,ఆస్తినష్టం తప్పింది.గ్యాస్ సిలిండర్లు వాడే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,లీక్ అయినట్లు అనిపిస్తే వెంటనే రెగ్యులేటర్ ఆఫ్ చేసి తలుపులు,కిటికీలు తెరవాలని పోలీసులు సూచించారు.

## 3న టియుడబ్ల్యుజె జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/నందికొండ:** ఈనెల3న నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి,వారి హక్కుల రక్షణ కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడే నమ్మకమైన సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని ఆయన అన్నారు.ఈమహాసభల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడం,ఇంటి స్థలాలు,ఇండ్ల నిర్మాణం చేపట్టడం,హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించడం వంటి అంశాలపై చర్చిస్తామన్నారు.నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈప్రతిష్టాత్మక మహాసభలకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి,యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విరాహత్ అలీ, కె.రాంనారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో నాగార్జునసాగర్ జర్నలిస్టు నాయకులు నరసింహ,టికె.ప్రకాష్,అప్పారావు,రాజు,రవి,శివరామ ప్రసాద్,విజయ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల సభను విజయవంతం చేయండి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవుల ఎస్‌సి హోదాను రద్దు చేయాలని కుట్రలు చేస్తోందని,అందుకు నిరసనగా యావత్ క్రైస్తవ సమాజం ఒక్కటై పోరాటం చేయాలని టీఎస్ క్రిస్టఫర్ పిలుపునిచ్చారు.ఈనెల13న నల్లగొండలోని లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐసీఎఫ్ నల్లగొండ కోఆర్డినేటర్ డేవిడ్ రాజు అధ్యక్షతన సోమవారం పట్టణంలోని సువార్త నిలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి జిల్లా వ్యాప్తంగా నల్లగొండ పాస్టర్ ఫెలోషిప్,పెద్దలు,రోమన్ క్యాథలిక్ ఫాదర్లు, ఉద్యోగులు,క్రైస్తవులు పాల్గొన్నారు.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్ క్రిస్టఫర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల ఎస్‌సి హోదాను రద్దు చేసే ఆలోచనను నిరసిస్తూ ఏఐసీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 13న నల్లగొండలోని లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని,ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.దళిత క్రైస్తవులకు న్యాయమైన హక్కైన దళిత హోదా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు,రోమన్ క్యాథలిక్ ఫాదర్ శౌరయ్య,సీబీసీ జేమ్స్,పాస్టర్లు ప్రవీణ్, సమర్పణ కుమార్,మోసెస్,జాకబ్,ఫాదర్ జీవన్ కుమార్,చింత సుధాకర్,శ్రీను,యాకోబు,ప్రభుదాసు,రిటైర్డ్ హెచ్ఎం కొంపల్లి భక్షపతి, రిటైర్డ్ ఎస్ఈ చిట్యాల పాల్ రాజు, మాచర్ల గిరి ప్రకాశ్,మాగి జోసెఫ్,మేడి లక్ష్మయ్య,సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు డిస్కం ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలి




**ప్రజాపక్షం/నకిరేకల్** : రైతు డిస్కం ఏర్పాటును కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.రైతు డిస్కం ఏర్పాటుతో లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. మిషన్ భగీరథ ప్రాజెక్టులో కూడా తీవ్ర విద్యుత్ సంక్షోభం ఎదురవుతుందని పేర్కొన్నారు.రైతులను ఇబ్బంది పెట్టే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిస్కం తీసుకొస్తుందని ఆరోపించారు.ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు సంధినేని వెంకటేశ్వరరావు,గొర్ల వీరయ్య,సామ శ్రీనివాస్ రెడ్డి,పెండెం సదానందం,రాచకొండ వెంకన్న, పల్లె విజయ్,గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పంచాయతీ అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈసందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్న అంజయ్య మాట్లాడారు.పంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చే 9,500 జీతంతో కుటుంబాలు గడవని పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వేతనాలను ప్రతినెల ఒకటో తేదీని కార్మికుల ఖాతాలో జమ చేయాలని కోరారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు గుడుగుంట్ల వెంకటయ్య, పున్నంరాజు వెంకన్న,కత్తుల రామలింగయ్య, సిహెచ్ రాంబాబు,యాదయ్య, సైదులు,రమేష్,లచ్చయ్య,గిరి,మల్లయ్య,లక్ష్మమ్మ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ఉద్రిక్తత




**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు గృహాన్ని ప్రారంభించడం వ్యతిరేకిస్తూ గ్రామ సర్పంచ్ వాణి కృష్ణారెడ్డి ఆరోపించారు. సోమవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు గృహాన్ని ప్రారంభించడం వ్యతిరేకిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఇరు వర్గాల మధ్యన ఘర్షణ చిల్లరేగడంతో పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సర్పంచ్ భర్త ఫిర్యాదు చేశారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు కార్యకర్తలతో కలిసి సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి వెళ్తుండగా బీబీనగర్ సిఐ కృష్ణారెడ్డి పై చేయి చేసుకున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ ఆరోపించారు.

## ట్రిపుల్ ఐటి, బాసరకు, పాలిసెట్‌కు విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభను చాటుకొని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ టెక్నాలజీస్ ద్వారా విడుదల చేసిన జాబితాల్లో పుల్లె రాకేష్ ఎంపిక య్యారు. అదే విధంగా టిజిఎస్ఆర్‌జెసి, పరీక్షలో బొట్ల చందన ఎంపికయ్యారు. పాలిసెట్ ఫలితాల్లో చింతల భరద్వాజ్ ఎంపిక య్యారని మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే పక్కా ప్రణాళికతో విద్యా ర్థులను సంసిద్ధం చేస్తూ జిల్లా స్థాయిలో ఎస్ఎస్‌సిలో మంచి ఫలితాలు సాధించామని నేడు వెలువడిన త్రిబుల్ ఐటి, టిజిఎస్ఆర్‌జెసి, పాలిటెక్ని ఫలితాల్లో, పాలిసెట్ ఫలితాల్లో కూడా పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## వడగాడ్పులపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : రోజురోజుకూ పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ సూచించారు. ఎక్కువగా నీరు తాగాలని, మద్యం,క్రూర మాంసాహారం, డీప్ ఫ్రై వంటకాలకు దూరంగా ఉండాలని తెలిపారు.తేలికగా జీర్ణమయ్యే ఆహారం, పండ్లు,మజ్జిగ తీసుకోవాలని,గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు.యువత మద్యం,శీతల పానీయాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.వేసవిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండలో తిరగవద్దని సూచించారు.

# ఉత్సాహంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా జూన్ 1న మండల వ్యాప్తంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల కేంద్రంలోని 1వ వార్డులో నిర్మించిన లబ్ధిదారుడు ఎండీ సోనీ ఖలీల్ నూతన ఇందిరమ్మ గృహంలో సామూహిక గృహప్రవేశ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో రాములు నాయక్, స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి, చందర్ గౌడ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, సెక్రటరీ అంబోజు శేఖర్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రంగ స్వప్నస్వామిపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని రాఘవపురం, రుద్రవెల్లి, బ్రాహ్మణపల్లి, మహాదేవపూర్, బీబీనగర్ గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి సోమవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచుల తో ప్రారంభోత్సవాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరమే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంజాల శ్రీనివాస్ గౌడ్, జీలకపల్లి సరళ అశోక్ రెడ్డి, శ్రీకాంత్, దండం అనిత ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జాకిరద్దీన్, ఉప సర్పంచ్ సిల్వార్ కవిత తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని సోలిపేట గ్రామంలో సోమవారం సామూహిక నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష రాజు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, వార్డ్ మెంబర్లు ఆంజనేయులు గౌడ్, ధీరావత్ స్వామి నాయక్, దిరావత్ రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి రామస్వామి, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, వార్డు మెంబర్ రామకృష్ణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశం కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఇందిర, వివిధ గ్రామా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు వార్డ్ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు హాజరై లబ్ధిదారులతో సామూహిక నూతన గృహ ప్రవేశాలలో రిబ్బన్ కటింగ్ చేసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన గృహంలోకి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మహమ్మద్ అబ్దుల్ నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్త ఇంటిలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు మెంబర్లు నేరటి సురేష్ మానస, కడారి పాపయ్య పావని, వనం అండాలు యాదగిరి, బొడ్డుపల్లి శోభ, పంచాయతీ సెక్రెటరీ అయ్యప్ప రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ హేమలత, కరోబార్ గోగు మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది నరసింహ, మేడి కృష్ణ కోనూరు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి** :భువనగిరి పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎంపీ, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిధారులు ముప్పారం అనురాధ, అంతటి మాధవి, తిరుపతి ఎల్లమ్మ, వడ్ల రాములమ్మ, మొత్తం నాలుగు ఇండ్లను ఉప సర్పంచ్ చిలుకలు సంతోష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్‌లతో కలిసి ప్రారంభించారు. వార్డ్ మెంబర్స్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, యువజన నాయకులు చిలుకల శివ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రామకృష్ణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నర్సిరెడ్డి నారి మహేష్, సరసాని కృష్ణవేణి, గ్రామ పెద్దలు వారాల రామచంద్రా రెడ్డిలు గృహ ప్రవేశంలో వారి వెంట ఉన్నారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్** : పేద ప్రజల సోంతింటి కళలను కాంగ్రేస్ ప్రభుత్వం నెరవేర్చిందని, పేద ప్రజలకు కాంగ్రేస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుదని యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ ల పోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూర్ మండలంలోని కొండాపూర్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహాకారంతో



నిర్మించబడిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా 8 ఇండ్లు పూర్తి చేసినట్లు త్వరలో మిగత 2 ఇండ్లు పూర్తి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రంలో ఉప సర్పంచ్ మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కోటేష్, గ్రామ పెద్దలు, వార్డ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బుర్రి శ్రీను అన్నారు. సోమవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు వారు హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ సహకారంతో సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు సొంతింటి కల నెరవేరిందన్నారు. రెండవ విడతలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సోమ సుందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన గంగాపురం పుష్పమ్మ అశోక్ దంపతులకు, వస్తాకొండూరు గ్రామంలో మంజూరు అయిన ఇందిమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమం సోమవారం గ్రామ సర్పంచ్‌లు గద్వాల ఉపేందర్, లింగాల అనిల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నేరవేరిందని అన్నారు. ఇండ్లు లేని ప్రతి కుటుంబానికి ఎంఎల్‌ఏ సహకారంతో ఇండ్లను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్‌దాస్ యాదగిరి, వార్డు సభ్యులు స్వాతి, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, ఇందిరమ్మ కమిటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండల పరిధిలోని పేర్వాల గ్రామంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ సహకారంతో అచ్చి రమేష్, బట్టు నాగరాజులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లను సోమవారం గ్రామ సర్పంచ్ నగేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి నిరుపేదకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్, సత్యనారాయణ, పెద్దవెంకులు, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, ముత్యాలు, సైదులు పాల్గొన్నారు.

